

# చలం ఇడ్లీలు

కె వి యస్ శర్మ

చలం, నేను ఇంజనీరింగ్ కాలేజీలో ఒక్క సారే చేరాము కాని ఫైనలియరు ఎరాకు మా స్నేహం పెద్ద చెప్పుకోదగ్గంలగాలేదు చివరి ఏడాది నెలరోజులు టూర్‌కి వెళ్ళినప్పుడు మేము ఇద్దరం ఒకే పెట్టిలో గడిపాము ఇబ్బంది పడకుండా మా ప్రొఫెసర్‌గారే రైల్వేవారితో మా కోసం ప్రత్యేకం ఒక బోగి రాను పోనూ మాట్లాడారు మా పెట్టెలో ప్రతీ విద్యార్థి తలో బర్తు తీసుకోగా చలం మిగిలిపోయాడు బోగీలోఉన్న వాళ్ళు పెట్టెల్లో ఎక్కడా అతనికి బర్తు దొరక లేదు అతనువెళ్ళి ప్రొఫెసరుగారితో తన బాధ చెప్పుకున్నాడు ఆయన చలాన్ని తీసుకువచ్చి నాతో "శర్మా నీ భోషాణపెట్టెమీద చలం సరిపోతా డనుకుంటాను దానిమీద పడుకోనీ" అన్నారు అయితే మా ప్రొఫెసరుగారికి నా పెట్టె సంగతి ఎలా తెలిసిందా అని మీరు ఆశ్చర్యపోవచ్చును మా నాన్నగారికి నా అజాగ్రత్తమీద నమ్మకం ఎక్కువ అందుకని ఇంట్లో మా తాతలనాటి భోషాణానికి రంగులు వేయించి దేవుడి గుళ్ళో గర్భ గుడికివేసే అంత పెద్ద తాళంవేసి ఆమాత్రం పెట్టెఉంటే దొంగలంతా సులభంగా ఎత్తుకు పోలేరని చెప్పారు మా మామ్మ దానినిండుగా నేతిక సరిపోయేటట్లుగా సున్నుండలు, చెక్కలూను పెట్టింది మా ఇంట్లో ఎవరిమాట వాళ్ళదే. రెండోవాళ్ళమాట వినిపించుకోరు మా అమ్మ మా ప్రొఫెసరుగారింటికివెళ్ళి ప్రొఫెసర్ భార్యతో "మా అబ్బాయి చిన్నవాడు దారితప్పి పోకుండా చూసుకోమని చెప్పండి వాడికి వేళ్ళకిగాని టిఫిన్ తినడం కూడా తెలియదు వాడి ఆకలి విషయం కూడా ఇంకోళ్ళు చెప్పాల్సిందే నెలరోజులంటే ఏమిటోగాఉంది" అంటూ కళ్ళనీళ్ళు పెట్టు కొందిట ఇది చాలనట్టు మా నాన్నగారు స్టేషన్‌కి వచ్చి నన్నూ, నా భోషాణాన్ని నా స్నేహితులకి పేరు పేరునా అప్పజెప్పి మా ప్రొఫెసర్‌గారికి ప్రత్యేకంగా అప్పచెప్పారు అవిధంగా మా ప్రొఫె సరుగారి దృష్టిలో నా పెట్టె తేబడింది పైగా చలం సరిగ్గా అయిదడుగులు ఉంటాడు. తరు వాతి రోజుల్లో ఎప్పుడూ తను అయిదడుగుల ఒకటిన్నర అంగుళాలని, ఆ ఒకటిన్నర సంగతి నేను మర్చిపోతే నా జట్టుండదని అనేవాడు. పొడుగు అంతమాత్రం ఉండి బొద్దుగా, గుండ్రంగా వాళ్ళమ్మమ్మగారి దృష్టిలో ముద్దొస్తూ ఉండే వాడు (ఒకే కూతురవటంచేత పిల్లల దగ్గరే ఉంటోందిట) ఏదైతేనేం నా పెట్టెమీద చలం చక్కగా ఇమిడికగా కొంచెం కాళ్ళు ముడుచుకుని పడుకునేవాడు.

మొదటిసారి అతని స్వభావం నాకు బాగ అర్థమైంది, ఆనెలలోనే మేమంతా ఏదైనా స్టేషన్ రాగానే గబ గబా దిగిపోయి ఆడవాళ్ళ పెట్టెలవేపు పరిగెత్తి అందులో మాకు నచ్చిన అమ్మాయిలకి ఒకటో ఆరో పోజులుకొట్టి గార్డు ఈలవేసేసరికి మా బోగీ ఎక్కేసేవాళ్ళం ఇంట్లో అమ్మా నాన్నా ఎదురుగా చదవటానికి భయపడే పుస్తకాలు కొని బాహాటంగా చదివే వాళ్ళం ఇంతమంది ఇంత విజృంభిస్తున్నా చలం మారలేదు భోజనానికి స్నానాది కాలకి తప్ప పడుకున్నవాడు లేచేవాడుకాదు నా పెట్టె తెరవటానికి అడ్డంగా ఎప్పుడూ దానిమీద పాల సముద్రముపై శేషసాయిలా చలం ఉండేవాడు. పైగా ఎంత బద్ధకస్తుడంటే తన మాసిన బట్ట లన్నీ నా బెడ్డింగుమీద పారేసేవాడు "ఏమిటయ్యా ఇది ఇంత దురలవాట్లు నీకు" అంటే "మీరు కట్టినపాటి డబ్బు నేనూ కట్టాను మీరందరూ రాజుల్లా పడుకున్నారు నేనేమో ఇలా బాధ పడుతున్నాను పైగా నాకున్న నీట్‌నెస్ అసలు మా ఇంట్లో ఎవరికీలేదు" అన్నాడు

అటువంటివాడితో వాదనేమిటని మేమే అతని బట్టలు అవీ సర్దేవాళ్ళం మేము ఉత్తరదేశంలో తిరిగినంత కాలం టూర్ని, ఆదేశాన్ని పూర్తిగా అన హ్యించుకుంటూనే ఉన్నాడు మేమంత టూర్‌తో చాలా సరదాగా తిరిగాము రక రకాల డామ్స్, రెండు హార్బర్లు, డాక్కు చాలా పిరాజులు చూసాము. ఇవేవి అతనికి నచ్చినట్టు కనపడలేదు ఉండ బట్టలేక ఒకరోజు అతన్ని "ఎందుకు నీ కీ అసం తృప్తి?" అని అడిగాను

"ఇది మనుష్యులుండే దేశమేనా?" అని ఎదురు ప్రశ్నించాడు

"మరి వీళ్ళంతా ఎవరు?" అన్నాను అర్థం కాక

"వీళ్ళంతా మనుష్యులని నాకు నమ్మకంలేదు"

వీళ్ళే మనుష్యులైతే ఇక్కడ ఇడ్లీలు దొరకాలి" అన్నాడు.

అతని దృష్టిలో మనుష్యుల్ని గుర్తించే విధానం ఇడ్లీలు తినడముమీద ఆధారపడి ఉండాలన్నమాట అదే కొందరు వాళ్ల వూరు విద్యార్థులతో అంటే అతనికి ఇడ్లీలంటే చాలా ఇష్టమని పుట్టింట్లో ఉన్నన్నాళ్ళు వాళ్ళ అమ్మమ్మగారు రోజూ చేసి పెట్టేవారని హాస్టల్లో కూడా ఇడ్లీలు ఇవ్వని రోజు అతను చిరాకుగా ఉంటాడని చెప్పారు నా కప్పుడనిపించింది ఇడ్లీలను చలం ప్రేమించినంతగా ఎవరూ ప్రేమించలేరని లేక చలం ఇడ్లీలను ప్రేమించినంతగా దేన్నీ ప్రేమించలేడని

అయితే కథ అక్కడితో ఆగినా బావుండును చలానికి నాకు బి యి లో ఫస్టుక్లాసు రావటం చేత ఖరగ్‌పూర్ ఐ ఐ టి లో మాకు ఎమ్. టెక్‌లో సీటు వచ్చింది ఆ ఏటినుండి పైగా మన ప్రభుత్వము ఇంజినీరింగ్‌లో పోస్టు గ్రాడ్యుయేటు చేసేవాళ్లందరికి నెలకి రెండువందల యాభై



రూపాయలు ముట్టచెప్పదలుచుకున్నట్టుగా ప్రకటించింది. ఎల్లాగో ఇంకే ఉద్యోగమైనా అంతకంటే ఎక్కువరాదు కనుక ఖరగ్‌పూర్ వెళ్లాం. అక్కడ గోఖలే హాల్‌లో మాకు పక్క పక్క రూమ్సు ఇచ్చారు దాంతో మా స్నేహం పెరిగిపోయింది

ఖరగ్‌పూర్ గురించి ఒక్కముక్కలో చెప్పాలంటే అదో మహారణ్యం మెస్‌లో ప్రతిపూట బంగాళదుంపల కూరే మరేదైనా కూరగాయలు వండినా అవి బంగాళ దుంపలతో కలిపి వండటం చేత చుక్కల్లో చంద్రుడిలాగా ఉంటాయి పోనీ ఆ కూరైనా రుచిగా ఉంటుందా అంటే అదీ లేదు అక్కడ చాలాకాలంగా ఉన్నవాళ్లు "ఆ వూర్లో పూర్వం రిక్షా లాగుతున్న వాళ్లలో కొందరు ఐ ఐ టి పెట్టగానే వంటగాళ్లుగా చేరిపోయారు" అని చెప్తారు అది నిజమనిపించేది ఎగానికి సగం రోజులు భోజనం మానేసి ఏ పాలో తాగి పడుకునే వాళ్లం

అల్లాంటి వూళ్లో మూడోరోజుకల్లా ఎండిపోయిన తోటకూర కాడలా అయిపోయాడు చలం వాళ్లమ్మమ్మగారు రోజూ గుర్తుకు రావట మొదలుపెట్టారు. అయినా ధీరోదాత్తుడు కనుక ఇన్‌స్టిట్యూట్‌కి ఒక మైలు దూరంలో నాయరు కాంటీను ఉందన్న సమాచారం సేకరించాడు ఆరోజు సాయంత్రం అయ్యేసరికి పండులా తయారయివచ్చి నన్ను తయారు కమన్నాడు. ఇంత బద్ధకాలరావు "రాముడు పెందలకడే లేచును" అంత బుద్ధిమంతుడైపోయాడే అని ఆశ్చర్యపోయాను "ఎందుకని" అడిగాను "నాయరు కాంటీనుకు" పోదాం అన్నాడు ఈ హాస్టలు భోజనపు ముచ్చట తీరటంవల్ల సరేనని బయల్దేరాను

"ఏమున్నాయి" అని అడిగాము

"ఇడ్లీ, వడ, దోశ" అన్నాడు నాయరు తెలుగులో

"అయితే నాలుగు, నాలుగు ఇడ్లీలు పట్రా" అన్నాడు చలం

"అదేమిటోయి సాయంత్రము ఏడుగంటలైంది ఇడ్లీలు చెయ్యటానికి నాయరుకు బుద్ధి లేకపోతే తినడానికి మనకైనా ఉండద్దా అందులోనూ నాలుగా!" అన్నాను నా ఉద్దేశంలో ఇడ్లీలు పొద్దుటివేళ తినదగ్గ ఫలహారము అని

"ఏడ్చావు! భగవన్నామస్మరణకి, ఇడ్లీలు తినటానికి వేళా పాళ లేమిటోయి" అని కసిరాడు చలం

అది మొదలు మేము బయటికివెళ్తే ఇడ్లీలు తినాల్సిందే ఎప్పుడైనా రాత్రివేళ భోంచేసి అలా షికారుకు వెళ్లేవాళ్లం రెండు "హాల్బేరు పాక్" (ఆ వూళ్లో మిఠాయి కిళ్లీ పేరు) లు కొనుక్కుని "తినేవాళ్లం" చలం భాషలో మొదట్లో నేను ఎలాంటో "కిళ్లీ తినడమేమిటోయి! కిళ్లీ వేసుకోడం అనాలి" అనేవాడిని దాంతో అతను చర్చ లేవదీసేవాడు


"ఇక్కడున్న బెంగాలీవాళ్ళు, ఒడ్డెవాళ్ళు కాఫీ, టీ లు తినగా లేంది మనం ఘన పదార్థం కిళ్లీ తినడంలో తప్పేమిటి" అనేవాడు నిజమే బెంగాలీలో మరి" అమిచాయి ఖావో" అనాలి

ఇదంతా ఎందుకు చెప్తున్నానంటే ఇడ్లీలు సరిగ్గా దొరకని కారణంచేత బంగాళదేశం అన్నా అందులోని మనుష్యులన్నా సానుభూతి లేకుండాపోయింది చలానికి ఆ వూళ్లోఉన్న ఒకటిన్నర హోటళ్లు ఎప్పుడోకాని ఇడ్లీలు వెయ్యవు అతన్ని సినిమాకి తయారు చెయ్యటం మరో పెద్ద ప్రయత్నం అతను బట్టలు వేసుకుని, తల దువ్వుకుని పౌడరు రాసుకునేసరికి తెల్లారిపోయేది. పైగా ఆ వూళ్లో మొదటి ఆట అయిదున్నరకే మొదలు— "ఏమోయి ఇంత ఆలస్యం చేస్తావు" అంటే

"రేపు నీకు పెళ్లయితే నీ భార్యారత్నం ఎలాగో ఆలస్యం చేస్తుంది దానికి నేను ట్రెయినింగు ఇస్తున్నాను" అనేవాడు "పైగా ఈ వూళ్లో మనం చూసేవి సినిమాలనకు ఉన్న మూడు సినిమా హాల్సులోనూ సినిమా చూసేది తక్కువ. నల్లుల పోటు ఎక్కువ ఆలస్యం అయినా పరవాలేదు" అని కేకలు వేసేవాడు అందుకని ఫలానా హోటల్లో ఆరోజు ఇడ్లీలు చేస్తారని త్వరగా వెళ్లకపోతే అయిపోతాయని హడావిడి చేసేవాడిని. అది వెంటనే పని చేసేది ఆదరా బాదరా తయారైపోయేవాడు ఆరోజు నా ఖర్మకాలి ఆ హోటలువాడు ఇడ్లీలు వెయ్యకపోతే చలం తిట్టే తిట్లు "ఎందుకు చేసావురా భగవంతుడా ఈ తప్పు" అనిపించేలా చేసేవి

అందుకని అతని దృష్టి ఇడ్లీలమీదనుంచి దేనిమీదకైనా మళ్లించాలనిపించింది మామూలుగా ఆ వయసు అబ్బాయిలు అమ్మాయిలంటే ఇష్టపడతారుకదా అని "ఈ బెంగాలీ అమ్మాయిలు రసగుల్లాల్లా ఉంటారు కదోయి!" అన్నాను

"ఏమీ ఉండరు బెంగాలీ వాళ్లందరిని గీసిగీసి నల్ల బెంగాలీలు తెల్ల బెంగాలీలు అని విడదీయవచ్చు నల్లవాళ్లు బొగ్గుల్లా ఉంటారు. ఆ తెల్లవాళ్లు మంగోలియన్సు తెగకి చెందినవాళ్లు. వాళ్ల నక్కల్స్ చూస్తే తెలుస్తుంది పైగా వీళ్లకి రవీంద్ర సంగీతంతప్ప సంగీతము కాదని, తమ సంస్కృతితప్ప ఏదీ నిజమైన సంస్కృతి కాదని నమ్మకం త్యాగరాజెవరని అడుగు మాటికి తొంభై మందికి తెలియదు నేను చదువుకోని వాళ్లమాట



# చలం ఇడ్లీలు

ఉదువుకున్న వాళ్లవాట వాప్రాసు వాళ్ల ఇళర్ల గురించి తెలుసుకోడానికి ప్రయత్నం కూడా చెయ్యరు ఇంత సుపీరియారిటీ కాంప్లెక్సు ఉన్నవాళ్లంటే నాకు అసహ్యం" అన్నాడు బెంగాలీలను కాచి వడపోసినట్టు

అయినా నా ప్రయత్నాలు మానలేదు నా ప్రేమో దంతాల్ని చిలవలు పలవలుచేసి పెంచి వూరిస్తూ చెప్పేవాడిని పైగా పదిహేడో నంబరుకు (మా మేనమామ కూతురు— ఈవిడ్ని చేసుకోకపోతే మా నాన్నగారు చెవి మెలేస్తారని చెప్పారు ఎలాగో తప్పనప్పుడు రొమాన్స్ పోగొట్టుకోడం ఇష్టంలేక) ప్రేమలేఖలు వ్రాస్తే అతనికి జదివి వినిపించే వాడిని దాంతో కొన్నాళ్లకి చలానికి ప్రేమమీద అసక్తి పుట్టింది ప్రతి శనివారం ఇన్స్టిట్యూట్‌లో సినిమాలు చూపిస్తారు నెలకి ఒకటో రెండో రూపాయలు కడ్తే ఆ ఎడారి జీవితంలో ఆరోజే కొన్ని రంగులు కనిపిస్తాయి అక్కడికి తీసుకు వెళ్ళి చలాన్ని తిప్పటం మొదలు పెట్టాను

చలం బాగ మారాడనుకున్న తరువాత ఒక శనివారం "ఆ అమ్మాయి బావుందికదోయ్"అన్నాను నాకు నచ్చిన హో ముద్దబంతి పువ్వుని చూపిస్తూ

"అదేం అందమోయ్! నీ టేస్టు ఇంత పాడను కోలేదు చక్కగా బాపు బొమ్మలాగా స్లిమ్ అండ్ టాల్‌గా ఉండలి" అన్నాడు

నా అభిరుచి బాగా లేదన్నందుకు బాధ పడినా అతని మనస్సు కస్త ఆడపిల్లల అందమువైపు మొగ్గినందుకు సంతోషించాను అతని హృద యంలో ఇడ్లీలతోపాటు బాపు బొమ్మలాంటి అమ్మాయిలకు కాస్త చోటిచ్చాడు

చదువు పూర్తయ్యాక మా స్వంత వూరు విశాఖపట్నంలోనే లెక్చరర్ ఉద్యోగం అవడంచేత మామామ్మగారి తొందరవల్ల నా పదిహేడవ నంబరుతో పెళ్లైపోయింది కొన్నాళ్లకి పెళ్లి, ఉద్యోగం రెండులేవ చలం మా ఇంటికి వచ్చాడు "శర్మను చూసైనా బుద్ధి తెచ్చుకో అని ఇంట్లో నాన్న గారు కేకలు వేస్తున్నారు నా కింకా ఇరవై అయినా నిండలేదని పెళ్లికి తొందర లేదని మా అమ్మమ్మ గారు అంటున్నారు ఆవిడ దృష్టిలో మూడేళ్ల క్రితం నా వయస్సు పందొమ్మిదేళ్లు ఇప్పుడు ఇరవై అంటే ఆవిడ టైము స్కేలులో ఒక సంవత్సరం మూడు సంవత్సరాలకి సమానం ఆవిడ అరగంటలో వంట చేస్తానందంటే అరోజు మనం హోటల్లో భోంచెయ్యడం నయం" అని వాపోయాడు

అతనున్నన్నాళ్లు మేము ముగ్గురం సరదాగా తిరిగాము చివరి రోజున నా శ్రీమతి "ఏమండీ మీరు గూడా ఎందుకు ... చేసుకోరు" అని అడిగింది

"నా కింకా ఉద్యోగం సద్యోగంలేదు నాకు పిల్లనిచ్చేవాళ్లు లేరని అయినా కొంతకాలం ప్రేమించి హాయిగా చెట్టాపట్టాలు వేసుకుని డ్యూయెట్లు పాడుకుంటూ ఏ సాతునూర్ డామ్ దగ్గరో బోటు షికారు చెయ్యకుండా పెళ్లేమి టండీ" అని నవ్వేసాడు

కాని అతను మా ఆవిడ మాటలు నవ్వేసినంత తేలికగా తీసుకోలేదని తరువాత తెలిసింది వరంగల్లునుంచి "నా కీ వరంగల్లులో ఉద్యోగం అయింది ఇక్కడి భోజనము రుచి చూసాక, మీ అన్యోన్య దాంపత్యం చూసాక పెళ్లి ముందు జరిపి చెట్టా పట్టాలు, డూయెట్స్, బోటు షికార్లు వాయిదా వేస్తున్నాను ఎవరినైనా మంచి అమ్మాయిని చూడమని మా వాళ్లకి వ్రాస్తున్నాను" అంటూ ఉత్తరం వ్రాసాడు

మరో రెండు నెలలయేసరికి చలం తను తల్లి దండ్రులతో సహా విశాఖపట్నం వస్తున్నానని ఉత్తరం వ్రాసాడు అనుకున్న రోజున స్టేషన్‌కు వెళ్లి వాళ్లని మా ఇంటికి తీసుకువచ్చాను వాళ్లు ఆ వూరికి కొత్తగా వచ్చిన సత్యనారాయణగారనే ఇన్‌కమ్‌టాక్సు ఆఫీసరుగారి అమ్మాయిని చూడ్డా నికి వచ్చారుట మమ్మల్ని రమ్మన్నారు చూడ్డానికి అమ్మాయి కళగా బాగుంది చదువుకుందిట బాగా పాడుతుంది చలం తలిదండ్రులు ఆ అమ్మాయి చలానికి నచ్చితీరుతుందన్న నమ్మకంతో ఉన్నారు కాని నాకు కొంచెం ఆ అమ్మాయి బాపు బొమ్మల కన్నా రవివర్మ బొమ్మలకి దగ్గరగా ఉందేమో అన్న అనుమానం వేసింది

ఇంటికి రాగానే చలం "నా కా పిల్ల నచ్చలేదు" అన్నాడు పిడుగుపాటులా

"మా అందరికీ నచ్చిన పిల్ల నీ కెందుకు నచ్చలేదు?" అని అతని తండ్రి నిలదీసారు

"ఇంట్లో అందరికీ నచ్చినా అమ్మచేసే వంకాయ కూర మీ కెందుకు నచ్చదు?" అని ఎదురు ప్రశ్న వేశాడు చలం

ఆయన పాపం దిగ్భ్రమ చెందాడు అప్పటికి ఏమీ అనలేక తరువాత నన్ను పిలిచి "సత్యనారా యణగారి సంబంధం మాకు చాలా కావలసింది. ఆయన తండ్రిగారు మా తండ్రిగారికి జన్మ జన్మలకు తీర్చుకోలేని ఉపకారం చేసారు ఇవన్నీ వీడికేం పట్టవు ఇప్పుడు ఆయన పిల్లనిస్తానంటే మనం కాదంటే ఏం బావుంటుంది. నువ్వైనా కాస్త వాడికి నచ్చచెప్పు నాయనా!" అని బ్రతి మాలుకున్నారు


"అలాగేనండీ" అని కాసేపటికి చలాన్ని బయలు దేరదీసి హోటలుకు తీసుకువెళ్ళి ఇడ్లీలు ఆర్డరు చేసాను ఇడ్లీ మాట వినగానే మొహంలో చిటపటలు తగ్గించాడు అవి తినడం మొదలు పెట్టాక పూర్తిగా ప్రసన్నుడయ్యాడు. "వత్సా నీకే వరం కావాలో కోరుకో" అనే ధోరణిలో

మెల్లిగా "అంత లక్షణమైన అమ్మాయి నీకు నచ్చకపోవటమేమిటోయ్!" అన్నాను జవాబు తెలిసే ఉన్నా

"నేను చేసుకోబోయే అమ్మాయి బాపు బొమ్మలా ఉండాలి" అన్నాడు చలం

బాపుమీద కోపం వచ్చింది నాకు ఎప్పుడో నూటి కొకళ్లు కాని కనిపించనంత అందంగా ఎడుము అమ్మాయి బొమ్మలు గీసేసి యువ ప్రపంచంమీదికి శర పరంపరగా వదిలేయడంచేత చాలామంది నడుము అబ్బాయిలు మతులు పోగొట్టు కుని అల్లాంటి పెళ్లి కూతుళ్లే కావాలనటం దాని వల్ల చాలామంది కన్యలుగా ఉండిపోవలసి రావటం పాలియాండ్రీ నిషిద్ధమవడంచేత, తద్వారా అబ్బా యిలు బడుద్ధాయిలుగా ఉండిపోడం అబ్బ ఎంత పెద్ద విషవలయం బాపు ఎందు కీ విషయం సమాజ క్షేమం దృష్ట్యా గుర్తించలేదో!

కాని చలాన్ని దారిలోకి తీసుకు రావాలంటే పద్ధతి వేరు అందుకని "చూడమ్మా! చలం నీకు ఇడ్లీలంటే చాలా ఇష్టం పీలగా ఉన్నమ్మాయిలు గట్టిగా నాలుగు వాయిలకు సరిపడే పిండైనా రుబ్బ తారు బాపు బొమ్మలు పీలగా ఉంటాయి అందు చేత మేమంతా మా పెళ్లాలు చేసిన ఇడ్లీలు తింటూ ఉంటే నువ్వుమాత్రం హోటళ్లను పట్టు కుని అఘోరించాలి పైగా రబ్బరుతో బాపూ బొమ్మని చేసామనుకో దాంట్లోకి కొంచెం గాలి కొట్టామనుకో అప్పుడు ఆ బొమ్మ అందంగాను బలంగాను కనిపిస్తుంది అవునా ఆలోచించి చూడు సత్యనారాయణగారి అమ్మాయి కొంచెం గాలి కొట్టిన బాపూ రబ్బరు బొమ్మలా ఉండ దనా? ఆవిడ కనుక అయితే నీకు పైగా ఎప్పు డైనా మాలాంటివాళ్లు వస్తే మాకు కూడా చక చకా పిండి రుబ్బి ఇడ్లీలు చేస్తుంది. నేను చెప్పి పట్టు. అదే ఆ అమ్మాయి బాపు బొమ్మ అయితే






# పుష్పము మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ,మీ సరియైన చర్యను గురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టుకార్డుపైన మీకు ఇష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేదీ, వేళవివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసిపంపండి. జ్యోతిషశాస్త్రములోని రహస్య గణితము మూలముగామేము గుణించి, మీరు కార్డు వ్రాసినతేదీ లగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవిత మార్గము,ఏ వ్యవహారములో మీకు జయము కలుగునో, ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు,మార్పులు,ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, విధివిక్షేపములు, లాటరీ, ఆకస్మిక ద్రవ్యలాభము మొదలగువానిని గురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు.1.25న. పై. లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి. పి. ఛార్జీలు ప్రత్యేకం) దుష్టగ్రహములేవైనా ఉన్నయెడల శాంతిచేయు విధానం కూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా లేనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించండి. అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

**PT. DEV DUTT SHASTRI, RAJ JYOTHISHI (A.W.P)**
**P. B. 86, JULLUNDUR CITY.**



బహుమతికైన లేబిల్ కొరకు ప్రతి టిన్నుమీద చూడండి.





# చలం ఇడ్లీలు

ఉంటే ఎల్లా ఉంటుందో అల్లా ఉందో లేదో కావాలంటే మరోసారి చూసి తేల్చుకో" అని బోధ చేసాను.

**మరోకసారి ఆ అమ్మాయినిచూస్తే** పోయే దేమిటి అనుకున్నట్టున్నాడు, ఒప్పుకున్నాడు అందుచేత రాత్రికి రాత్రి సత్యనారాయణగారింటికి వెళ్ళి చలం రేపు మళ్ళీ అమ్మాయిని చూస్తాడని చెప్పి మర్నాడు వారు నడుచుకోవలసిన విధాన ముపదేశించి వచ్చాను

మర్నాడు మేము వెళ్ళేసరికి ఆయన సాదరంగా ఎదురువచ్చి లోపలికి తీసుకు వెళ్ళారు కాసేపటికి వారి అమ్మాయి ఆవిర్లుకక్కే దూదిపింజాల్లాంటి ఇడ్లీలు తీసుకు వచ్చింది చలం నేనూ అవి తింటూ ఉంటే సత్యనారాయణగారు "అసలు ఇడ్లీకంటె శ్రేష్ఠమైన పిండి వంటలేదు పూర్తిగా ఉడికించి వండటంవల్ల జబ్బులు చెయ్యవు అసలు ఉల్లి చేసిన మేలు తల్లి కూడా చెయ్యదు అంటారు. కాని నన్నడిగితే ఇడ్లీలు చేసిన మేలు తల్లి కూడా చెయ్యదు అని మార్చాలంటాను. అందుకని మా ఇంట్లో రోజా ఇడ్లీలే తింటాము. మా అమ్మాయికి కూడా బాగా చెయ్యటం వచ్చును ఇవి మా అమ్మాయి చేసినవే" అని అనర్గళంగా ఉపన్యసిస్తూపోయాడు.

సత్యనారాయణగారిని తనని ఒకే అభిప్రాయాలవటం చలానికి చాలా నచ్చింది అందుకని ఆయనవేపు గౌరవంగాను, ఇడ్లీలు తయారు చేసిన వారి అమ్మాయికేసి అభిమానంగాను చూసాడు. అదే అదనుగా చలాన్ని "ఎలా ఉంది?" అనడిగాను

"ఫస్టుగా ఉంది" అన్నాడు "ఇడ్లీలు తయారు చేసినవారు ఇడ్లీలంతా బాగున్నారు"

తరువాత ఓ శుభ ముహూర్తానికి చలం సత్యనారాయణగారికి అల్లుడయ్యాడు ఆ సందర్భంలో నేనో ఖరీదైన ఇడ్లీ పాత్ర బహూకరించాను. కాని ఎప్పుడైన ప్రణయంలో ఆదమరిచి అలవాటు కొద్దీ అభిమానం చూపబోయి భార్యను పొగుడుతున్నాననుకొని "ఇడ్లీలా ఉంటావు! రాణీ!" అంటాడేమో అన్న భయం నాకు ★

